::: "సుందరకాండ పఠనం" - శ్రీ అన్నమాచార్య సంకీర్తన ::: (30.11.2020)

రాగం : హంసనాదం - గానం : శ్రీ కె. సరస్వతి ప్రసాద్

01. పల్లవి : విశ్వ ప్రకాశునకు వెలియేడ లోనేడ ।
శాశ్వతున కూహింప జన్మ మిక నేడ ॥ ॥ విశ్వ ॥

02. చరణం : సర్వ పరిపూర్ణునకు సంచార మిక నేడ ।
నిర్వాణ మూర్తికిని నిలయ మిక నేడ ।
పుర్వీధరునకు కాలూద నొకచోటేడ ।
పార్వతీ స్తుత్యునకు భావమిక నేడ ॥ ॥ విశ్వ ॥

03. చరణం : నానా ప్రభావునకు నడుమేడ మొదలేడ ।
ఆనన సహస్రునకు నవ్వలివ లేడ ।
మౌని హృదయస్థునకు మాటేడ పలుకేడ ।
జ్ఞాన స్వరూపునకు కాన విన నేడ ॥ ॥ విశ్వ ॥

04. చరణం : పరమ యోగీంద్రునకు పరులేడ తానేడ ।
దురిత దూరునకు సంస్తుతినింద లేడ ।
తిరు వేంకటేశునకు దివ్య విగ్రహమేడ ।
హరికి నారాయణున కపుగాము లేడ ॥ ॥ విశ్వ ॥

- - -